https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
పేజీలు : 12 బుధవారం అక్టోబర్ 11-2023 https://vijayamdaily.com



# విక్రమార్కుడే టార్గెటా...?

## మధిరలో గులాబీ జెండా గెలుపే లక్ష్యమా..?

### హ్యాట్రిక్ హీరో విజయాన్ని అడ్డుకునే ప్రయత్నమా..?

- నెక్స్ట్ ఎన్నికలే టార్గెట్‌గా పథకాలు మంజూరు చేస్తున్నారా..?
- దళితబంధును అసరాగా చేసుకుంటున్న టి.సర్కార్
- హస్తంకు పట్టున్న మండలాలే టార్గెట్
- ఇంటింటా పథకాన్ని అమలు చేసే యోచన
- బీసీ బంధు అమలులో వేగం పెంచిన ప్రభుత్వం
- సీఎం మాస్టర్ ప్లాన్‌ను తిప్పికొడుతున్న కాంగ్రెస్ నేత
- ప్రతి అంశాన్ని తమ వైపు మల్చుకుంటున్న సీఎల్పీ నేత







సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను సీఎం కేసీఆర్ టార్గెట్ చేశారా..? ఆయన వరస విజయాలను అడ్డుకునే పయత్నం చేస్తున్నారా..? మధిరలో గులాబీ జెండాను ఎగురవేసే పనిలో నిమగ్నమైయ్యారా..? అందుకే ట్రబుల్ షూటర్ రంగంలోకి దిగారా..? సర్కార్ పథకాలను అసరగా చేసుకుని ఓటర్ల మేథస్సుపై దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారా..? అంటే నిజమేనని అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.. దేశంలోనే రాజకీయ చాణుక్యుడిగా పేరు గాంచిన సీఎం కేసీఆర్.. మరోసారి తన చాణుక్యతను బయటపెట్టే పనిలో పడినట్లు తెలుస్తోంది..? 2లో..



# విక్రమార్కుడే టార్గెటా..?

(మొదటిపేజీ తరువాయి..)

అందుకు ప్రభుత్వం ఏం చర్యలు తీసుకోబోతుంది..? ఎలాంటి ప్రణాళికను రచించబోతుంది..? భట్టి విక్రమార్కను ఏ విధంగా ఓడించే ప్రయత్నాలు చేయబోతుందో..? 'విజయం' తెలుగు దినపత్రిక అందించే ప్రత్యేక కథనం..

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)



తెలంగాణ రాష్ట్రంలోనే కాంగ్రెస్ పార్టీకి ప్రాణం పోసిన ఏకైక నాయకుడు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క.. రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమైన నాయకులు పార్టీ వీడుతున్నప్పటికి ఎదరక..బెదరక దీరుడై నిలబడిన ఆయన పార్టీని ముందుకు నడిపించాడు.. ఒక వైపు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్తూ పార్టీని బలోపేతం చేస్తుంటే.. మరో వైపు పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి తన మారీ?జంతో పార్టీని బలోపేతం చేస్తున్నారు. ఇలా ఇద్దరు కలిసి జోడేద్దుల వలే నిలబడి రాష్ట్రంలో పార్టీకి పునర్వైభవం తీసుకొచ్చారనే చెప్పాలి.. అట్టడుగుకు పడిపోయిన కాంగ్రెస్ పార్టీని నిలబెట్టిన ఘనత కూడా ఈ ఇద్దరికే దక్కుతుంది.. ఆ పద్దతే బీఆర్ఎస్ పార్టీ అధినేతకు నచ్చనట్లుంది.. అందుకే కాంగ్రెస్ కు రెండు ప్రాణవాయువులైన భట్టి, రేవంత్ లను ఓడిస్తే కాంగ్రెస్ పతనం ఖాయమని భావిస్తున్న సీఎం కేసీఆర్ ఆ విధంగా కసరత్తు మొదలు పెట్టారనే చెప్పాలి. ఇప్పటికే 2018 ఎన్నికల్లో రేవంత్ రెడ్డి విజయాన్ని అడ్డుకున్న సీఎం కేసీఆర్, రాబోయే ఎన్నికల్లో ఇద్దరిని గెలవకుండా చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లుగా తెలుస్తోంది.. ఈ మేరకు సీఎం కేసీఆర్ రాజకీయ చతురతను ప్రదర్శిస్తున్నారు.. ప్రభుత్వ పథకాలను అసరాగా చేసుకుని నిరుపేద దళితులకు గాలం వేసే పనిలో నిమగ్నమైయ్యారు.. దళితుల సంక్షేమం కోసం అమలు చేసిన దళితబంధు పథకాన్ని అసరగా చేసుకుని మధిర నియోజకవర్గంలో భట్టి విక్రమార్క విజయాన్ని అడ్డుకునే ప్రయత్నం జరుగుతున్నట్లు తెలుస్తోంది..

## ప్రభుత్వ పథకాలే అసరగా

తెలంగాణ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ రాజకీయ కోణంలోనే ప్రభుత్వ పథకాలు అమలు చేస్తుండటం చూస్తున్నాం. హుజురబాద్ ఉప ఎన్నిక సమయంలో అత్యవసరంగా తెరపైకి వచ్చిన దళితబంధు పథకం సీఎం కేసీఆర్ ఓట్ల రాజకీయంగా వాడుకునే ప్రయత్నం చేశారు. రాజకీయ శత్రువులుగా భావించే ఈటెల రాజేందర్ ను ఓడించడమే లక్ష్యంగా దళితులపై గురిపెట్టిన సీఎం కేసీఆర్ దళితబంధు పథకాన్ని అమలు చేయగా, హుజురబాద్ నియోజకవర్గం పాటు మధిర, తుంగతుర్తి మరో రెండు మూడు నియోజకవర్గాల్లో దళితబంధు పథకాన్ని అమలు చేశారు. ప్రతి నియోజకవర్గంలో ఒక మండలాన్ని రోల్ మోడల్ గా ఎంచుకున్న సీఎం కేసీఆర్ నేరుగా రాజకీయ శత్రువు అయిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గాన్ని ఎంపిక చేసి అక్కడ కాంగ్రెస్ పార్టీకి బలంగా ఉన్న చింతకాని మండలంలో దళితబంధు పథకాన్ని అమలు చేశారు. ప్రతి గ్రామంలో ఈ పథకాన్ని అమలు చేసి సక్సెస్ సాధించారు. కాగా చింతకాని మండలంతో పాటు మధిర నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి మరింత బలం పెరిగినట్లైంది.. ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరిగింది.. బీఆర్ఎస్ పార్టీ పై సానుకూల స్పందన వచ్చింది.. అనూహ్యంగా బీఆర్ఎస్ బలం పుంజుకుంది. దీంతో సీఎం కేసీఆర్ మరో ప్రయత్నం చేసే పనిలో పడ్డారు.

## భట్టి విక్రమార్కే టార్గెట్..?

రాష్ట్రంలో అత్యంత కీలక నేతగా ఎదిగిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను నివారిస్తే బీఆర్ఎస్ కు తిరుగుండదని సీఎం కేసీఆర్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.. అందులో భాగంగానే సీఎల్పీనేత భట్టి విక్రమార్కను సీఎం కేసీఆర్ టార్గెట్ చేసినట్లుగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అందులో భాగంగానే మధిర నియోజకవర్గ ప్రజలను బీఆర్ఎస్ కాకా పట్టే పనిలో పడ్డారు. ఇప్పటికే చింతకాని మండలంలో సూపర్ సక్సెస్ సాధించిన దళితబంధు పథకాన్ని అసరగా చేసుకుని మరో ప్రయత్నం చేయబోతుంది.. కాంగ్రెస్ పార్టీ పూర్తి బలంగా ఉన్న బోనకల్ మండలాన్ని టార్గెట్ చేసిన సీఎం కేసీఆర్, అక్కడ దళితులందరికి దళితబంధు పథకాన్ని అమలు చేసే పనిలో పడింది.. చింతకాని మండలంలో ఇంటింటా దళితబంధు పథకాన్ని అమలు చేయగా, సక్సెస్ అయ్యింది. అంతే కాకుండా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నియోజకవర్గం పై గురిపెట్టిన ప్రభుత్వం మరోసారి బోనకల్ మండలాన్ని టార్గెట్ గా చేసుకుంది.. అందులో భాగంగానే బోనకల్ మండలంలోని అన్ని గ్రామాలకు దళితబంధు పథకాన్ని అమలు చేస్తున్నట్లు స్వయానా ఐటీ, పురపాలక శాఖామంత్రి కె.తారాకరామారావు ప్రకటించారు. ఎందుకంటే బోనకల్ మండలంలో దళితులు అధికంగా ఉన్నారు.. వారందరు కాంగ్రెస్ వైపు ఉంటారనేది జగమెరిగిన సత్యం. అందుకే సీఎం కేసీఆర్ వ్యూహాత్మకంగా బోనకల్ మండలాన్ని వెంచుకుని, అక్కడ కాంగ్రెస్ పార్టీని దెబ్బతిసే పనిలో నిమగ్నమైయ్యారు. ఈ మేరకు రాబోయే అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందుగానే బోనకల్ మండలంలో దళితబంధు పథకాన్ని అమలు చేయాలని టి.సర్కార్ భావిస్తోంది.. అందులో భాగంగానే ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆధ్వర్యంలో సర్వే పనులను వేగవంతం చేశారు. ఇంటింట సర్వే చేస్తున్నారు. అతికొద్ది రోజుల్లోనే అర్హుల జాబితాను ప్రకటించే ప్రయత్నంలో జిల్లా కలెక్టర్ ముమ్మరంగా పర్యటిస్తున్నారు.

## బీఆర్ఎస్ ఎత్తులను తిప్పికొడుతున్న భట్టి

రాజకీయాల్లో అత్యంత అపరచాణిక్యుడిగా పేరుగాంచిన సీఎం కేసీఆర్ తన ఆలోచనలకు తిరుగు ఉండదు.. ఆయన ఎదైనా అనుకున్నాడంటే కచ్చితంగా చేసి నిలిచిగెలుస్తుండటం ఆయన నైజం. అందులో భాగంగానే మధిర నియోజకవర్గంపై కన్నేసిన సీఎం కేసీఆర్, భట్టి విక్రమార్కను ఓడించేందుకు రాజకీయ వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. కానీ ఓటమి ఎరుగని అపర దీరత్వం కల్గిన నేత సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్క సీఎం కేసీఆర్ వ్యూహాలను తిప్పికొడుతున్నారు. ప్రభుత్వం ఏ పథకం అమలు చేసిన తను ఓన్ చేసుకుంటున్నారు. ప్రభుత్వంపై విమ్మర్శలు చేస్తూనే తాను ఉంటేనే ప్రజలకు ప్రభుత్వ పథకాలు వస్తున్నాయనే విధంగా క్రియేట్ చేస్తున్నారు. తన వల్లనే ప్రభుత్వ పథకాలు ప్రజలకు వస్తున్నాయనే విధంగా ప్రజల ఆలోచనలను మార్చే ప్రయత్నంలో సక్సెస్ సాధిస్తున్నారు. అందుకే సీఎం కేసీఆర్ ఎత్తుగడలను చిత్తు చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది.

## రంగంలోకి ట్రబుల్ షూటర్

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క రాజకీయ చతురితను గుర్తించిన సీఎం కేసీఆర్ అతన్ని ఓడించేందుకు కావాల్సిన ప్రయోగత్మక ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే దళితబంధు, బీసీ బంధు పథకాలతో పాటు అభివద్ది పథకాలను అమలు చేసినప్పటికి భట్టి రాజకీయ చతురతను తగ్గించలేకపోతున్నారు. భట్టిని ఓడించాలంటే బీఆర్ఎస్ ఎన్నో ప్రయత్నాలు చేయాల్సి ఉంటుంది. అందుకే సీఎల్పీ నేతను ఓడించేందుకు ట్రబుల్ షూటర్ రంగంలోకి దిగుతున్నట్లు తెలుస్తోంది.. ఒక వైపు మధిర నియోజకవర్గాన్ని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు ఇంచార్జ్ ఇవ్వగా, ట్రబుల్ షూటర్ రంగంలోకి దిగితే మరింత పట్టు సాధించవచ్చని సీఎం కేసీఆర్ భావిస్తున్నట్లుగా తెలుస్తోంది.. అందుకే అతి త్వరలోనే ట్రబుల్ షూటర్ మధిర నియోజకవర్గంలో పర్యటించే అవకాశం ఉంది. మొత్తానికి రాష్ట్రంలోనే ప్రతిపక్ష పార్టీల్లో కీలక నాయకులను ఓడించాలనే లక్ష్యంగా అడుగులేస్తున్న సీఎం కేసీఆర్ ను దీటుగా ఎదుర్కొంటూ విజయం వైపు అడుగులేస్తున్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను ఎలా నిలువరిస్తారో..? మధిరలో ఎలా గెలుస్తారో..? వేచి చూడాల్సిందే..?



# ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలి

ఏన్కూరు, అక్టోబర్ 10(విజయం న్యూస్):

ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని వైరా నియోజకవర్గ ఎన్నికల అధికారి బి.సత్యప్రసాద్ అన్నారు. ఏన్కూరు-జూలూరుపాడు మండలాల సరిహద్దులోను, ఏన్కూరు-కామేపల్లి మండలాల సరిహద్దుల్లో ఏర్పాటు చేయాల్సిన చెక్ పోస్టుల ప్రదేశాలను ఆయన పరిశీలించారు. చెక్ పోస్టులను ఏర్పాటు చేసి నిఘా పెంచాలని, ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న నగదును సీజ్ చేయాలని ఆదేశించారు. వాహనాలను తనిఖీ చేయాలని అన్నారు. చెక్పోస్టులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైరా ఏసిపి రెహమాన్, వైరా, ఏన్కూరు తహసిల్దార్లు శ్రీనివాస్, శేషగిరిరావు, ఎండిఓ టి.కృష్ణ, ఎస్ఐ బాదావత్ రవి తదితరులు పాల్గొన్నారు.



ఖాళీల వివరాలు :
ఖమ్మం: స్టాఫ్ రిఫోర్టర్, ఖమ్మం ఆర్సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పో రేషన్, క్రైమ్, ఎడ్యుకేషన్.
పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.
మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్సి ఇన్‌చార్జ్.
సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యుకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్,
వైరా: వైరా ఆర్సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.
విలేకర్లు కావలెను
www.epaper.vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది
సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు, నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.
సంప్రదించాల్సిన నెంబర్: 99129 63565.

# బిఆర్ఎస్‌కు కొనసాగుతున్న అసమ్మతి

**మండలాల వారిగా ఏకమవుతున్న ప్రజాప్రతినిధులు**

**ఎమ్మెల్యే హరిప్రియకు టికెట్ ఇస్తే మూకుమ్మడి రాజీనామాలంటూ డిమాండ్**

**ఇప్పటికే స్పష్టం చేసిన తిరుగుబాటుదారులు**

**ఎట్టి పరిస్థితిలో బీఫామ్ అడ్డుకుంటామంటున్న కీలక నాయకులు**



**(ఇల్లందు-విజయం న్యూస్):**

దేవుడు వరమిచ్చిన..పూజారి వరమివ్వనట్లుగా మారింది ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ పరిస్థితి.. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేసేందుకు సీఎం కేసీఆర్ టిక్కెట్ కేటాయించగా, ఇల్లందు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకుల్లో కొందరు ఆమెకు టిక్కెట్ ఇవ్వటాన్ని బహిరంగంగానే వ్యతిరేకిస్తున్నారు. ఇప్పటికే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ మధ్య హెూరాహెూరీ పోరు నడుస్తుండగా, మరో కొంత మంది ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో అసమ్మతి గళం వినిపిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలై ప్రచారం చేసుకునే సమయంలో టిక్కెట్ ను వెనక్కి తీసుకోవాలని, మరోకరికి అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు అసమ్మతిని రగిలిస్తున్నారు. ఒక వైపు ఎన్నికల వాడివేడి పెరుగుతుండగా, మరో వైపు ఇల్లందు బీఆర్ఎస్ పార్టీలో అసమ్మతి గళం రగులుతుండటం గమనర్హం. ఇల్లందు నియోజకవర్గంలో రోజురోజుకు అసమతి సెగ రగులుతోంది. ఒక్కరు కాదు, ఇద్దరు కాదు, పదుల సంఖ్యలో ప్రజాప్రతినిధులు హరిప్రియ కు బీఫాం ఇవ్వోద్దంటూ తిరుగుబాటు జెండాను ఎగరేస్తున్నారు. బీఫామ్ ఇస్తే మూకుమ్మడి రాజీనామాలకు సిద్ధమని సాంకేతాలు ఇస్తున్నారు. ఇప్పటికైనా అధిష్టానం ఆలోచించి టికెట్ మార్చాలని డిమాండ్ చేస్తున్నారు. అభ్యర్థి మార్పు జరిగితే భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని స్పష్టం చేస్తున్నారు .ఇటీవల గార్ల,బయ్యారం మండలాల్లో పెద్ద ఎత్తున సమావేశమైన నాయకులు, ప్రజాప్రతినిధులు తమ వ్యతిరేక గళాన్ని బహిరంగానే వినిపించారు. ఇల్లంద నియోజకవర్గంలో బీఆర్ఎస్ పరిస్థితి రోజురోజుకు దిగజారుతుంది .ఎమ్మెల్యే హరిప్రియ గ్రాఫ్ పూర్తిగా పడిపోతుందనే చెప్పాలి. ఒక వైపు శత్రువులు ముమ్మరంగా ప్రచారం చేస్తుంటే, స్వంత పార్టీలోనే వర్గపోరుతో బీఆర్ఎస్ సతమతమవుతోంది.. కాంగ్రెస్ ఊహించని విధంగా కెరటంలా ఎగిసిపడుతుంటే, బీఆర్ఎస్ మాత్రం స్వంత కుంపటిని మార్చుకునే పనిలో నిమగ్నమైయ్యారు. ఇల్లందుకు ఇంచార్జ్ గా వచ్చిన రాజ్యసభ సభ్యుడు గాయత్రి రవి ఇల్లందులో వర్గపోరును చక్కదిద్దే పరిస్థితిలో నిమగ్నమైయ్యారు. ఇప్పటికే అపరేషన్ అకర్ష్ కార్యక్రమానికి తెరలేపి జడ్పీచైర్మన్ కోరం కనకయ్యకు అత్యంత సన్నిహితుడైన మడత వెంకట్ గౌడ్ ను పార్టీలో చేర్చుకున్నారు. అయితే బహిరంగంగా గళమిప్పుతున్న వారి పరిస్థితి విషయంలో కొంత ఆలస్యమవుతున్నప్పటికి ఒక్కోక్కరి పిలిచి మాట్లాడేందుకు సిద్దమైనట్లు తెలుస్తోంది. అయితే అసమ్మత్తి వర్గం మాత్రం అందుకు నిరాకరిస్తూ బహిరంగంగానే ఆరోపణలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ భర్త షాడో ఎమ్మెల్యేగా పనిచేస్తున్నారని, ఆయనే అడ్మినిస్ట్రేషన్ తో పాటు అన్ని కార్యకలాపాలు భర్త హరి సింగ్ నిర్వహిస్తున్నట్లు అసమతి వర్గం తెలుపుతుంది.. కబ్జాలు, దందాలు, బెదిరింపులు కేసులు ఆయన మెడకు చుట్టుకున్నాయని ఆరోపిస్తున్నారు. . ఇవే ఆరోపణలు చేస్తూ అసమతి వర్గం హరిప్రియ కు టికెట్ ఇవ్వద్దంటూ సంచలనం సృష్టిస్తున్నారు. గార్ల ,బయ్యారం మండలాల్లో పెద్ద ఎత్తున సదస్సు నిర్వహించారు .పదుల సంఖ్యలో స్థానిక సర్పంచ్లు ఎంపీటీసీలు, వార్డు కౌన్సిలర్లు తదితరులు హాజరయ్యారు .కీలకమైన నేతలు దమ్మలపాటి వెంకటేశ్వరరావు ,పులిగండ్ల మాధవరావు తదితరులు వ్యతిరేక వర్గాన్ని ఏకం చేస్తున్నారు .మండలానికి 2000 చొప్పున ఇల్లందు మున్సిపాలిటీతో కలిపి 12 వేల వరకు బిఆర్ఎస్ అంటే ఓట్లు రాకుండా అడ్డుకుంటామని పరోక్షంగా అధిష్టానానికి సూచించారు. 100 మంది కలిసి మంత్రి హరీష్ రావుతో తెగేసి చెప్పారు .అభ్యర్థి మార్పు ఉంటే గెలుపు కోసం కృషి చేస్తామని లేదంటే పార్టీ విడుదమని పరోక్షంగా సాంకేతం ఇచ్చారు. వద్దిరాజు రవిచంద్ర ,మంత్రి పువ్వాడ ,సత్యవతి ఎంపీ కవితలు పలుమార్లు అసమతి వర్గంతో చర్చించినప్పటికీ ఫలితం లేకపోయింది.



## అధిష్టానం దృష్టి:

ఇల్లందు నియోజకవర్గంలో చోటు చేసుకుంటున్న పరిణామాల పట్ల అధిష్టానం దృష్టి సారించింది. ఎన్నికల పరిశీలకుడి తోపాటు మంత్రులతో చర్చిస్తోంది .రెండు ,మూడు రోజులలో అసమతి వర్గం దారిలోకి రాకపోతే మార్పు పై తీవ్రంగా చర్చించే అవకాశం ఉంది .ఇదే విషయాన్ని అసమ్మతి వాదులు బహిరంగంగానే చెబుతున్నారు. పార్టీ నుంచి మాట్లాడదామని అసమతి వాదులను ఆహ్వానించిన వ్యతిరేకవర్గం మెట్టు దిగడం లేదు.

## ఎందుకింత రచ్చ

టిఆర్ఎస్‌లో ఎందుకు ఇత రచ్చ జరుగుతుందంటే కారణాలు లేకపోలేదు . అమ్మతి వర్గం ద్వారా తెలిసింది. ఏమిటంటే షాడో ఎమ్మెల్యేగా హరి సింగ్ ముద్రపడ్డాడు. ఇది వారు బహిరంగ చెప్తున్న విషయాలు .అంతేకాదు ఎదురు తిరిగిన వారిని భయపెట్టడం ,భయపెట్టించడం, ఆనవాయితీగా నాలుగు సంవత్సరాలుగా వస్తుంది. కీలకమైన నేతలపై కేసులు పెట్టించి నానా రకాలుగా ఇబ్బందులు పెట్టడం తెలిసిందేనంటున్నారు .అంతేగాక ఉద్యమకారులపై కేసులు పెట్టించి నరకయాతన చూపించిన దాఖలాలు ఉన్నాయంటూ ప్రత్యేకించి చెప్తున్నారు. భూకబ్జాలు , దందాలు తోపాటు ప్రతి పనిలో పర్సంటేజ్ తీసుకొని పార్టీకి ద్రోహం చేశారన్నది వీరి వాదన .ఇంకా చెప్పాలంటే ఓసి లో ట్రాన్స్ఫర్ట్ ను అడ్డుపెట్టుకొని అడ్డంగా దోచుకుంటున్నాడని ప్రధాన ఆరోపణ .ఆ సొమ్ముతోటే హరిప్రియ ఫౌండేషన్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేశాడని ముక్కు సూటిగా చెప్తున్నారు. ఇంకా తెలియని రహస్యాలు చాలా ఉన్నాయని పార్టీ అనుమతిస్తే బహిరంగగా చర్చిస్తామని అంటున్నారు.

## పొంచిఉన్న బీఫామ్ గండం:

ప్రస్తుత పరిస్థితులను పరిశీలిస్తే బీఆర్ఎస్ కు పెద్ద షాకే తగలనందంటే నిజమేనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎందుకంటే మండలాల వారిగా ప్రజాప్రతినిధులను కీలక నాయకులను అసమతి వర్గం ఏకం చేస్తూ ముందుకు నడుస్తుంది. మంత్రుల దృష్టికి ఎప్పటికప్పుడు జరుగుతున్న పరిణామాలను వివరిస్తున్నారు. ఇప్పటివరకు పేరు మాత్రమే ప్రకటించారు ఇంకా బీఫామ్ చేతికి రాలేదు. ఈ పరిణామం బట్టి చూస్తే ప్రస్తుత ఎమ్మెల్యేకు బీఫామ్ గండం ఉందని అసమతి వర్గాల ద్వారా తెలుస్తుంది. అభ్యర్థి మార్పు జరిగితే ఆశ్చర్యం లేదంటున్నారు. అభ్యర్థి మార్పు జరిగే విషయంలో ఆశ్చర్యం లేదంటున్నారు .ఇది ఇలా ఉంటే పార్టీ పరిస్థితి రోజురోజుకు దిగజారుతుంది నియోజకవర్గంలోని కార్యకర్తలు అయోమయంకు గురవుతున్నారు. పార్టీలో వర్గాలు ఏంటి అసమతి అసంతృప్తులు రోజురోజుకు పెరుగుతున్న పై బిఆర్ఎస్ విజయం పట్ల కార్యకర్తలు నిరాశతో ఉన్నారు. అసమ్మతి పెరుగుతుందా లేక అధిష్టానం పరిష్కరిస్తుందా వేచి చూడాలి.

# లింగారం తండా హైవే కనెక్టివిటీ రోడ్డు మరువత్తులు

**ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి చొరవతో పనులు వేగవంతం**

**ధన్యవాదాలు తెలిపిన తండా వాసులు**

**(కూసుమంచి-విజయంన్యూస్)**

లింగారంతండ హైవే కనెక్టివిటీ రోడ్డు పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఇటీవలే రోడ్డు విషయంపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు సర్పంచ్ బానోతు నాగేశ్వరరావు, నాయకులు వడ్తియా బాలు, రామూర్తి నాయక్ మరికొంత మంది గిరిజనులు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డిని కలిసి రోడ్డు చర్చించారు. దీంతో రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేస్తానని హామినిచ్చిన ఎమ్మెల్యే అనుకున్నట్లుగా అతి కొద్ది రోజుల్లోనే సంబంధిత రైతు వడ్తియా వీర్య తో మాట్లాడి నిర్మాణ పనులను ప్రారంభించారు. దీంతో గ్రామ సర్పంచ్ బానోత్ నాగేశ్వరావు, వార్డు సభ్యుడు బాలకృష్ణ, గ్రామశాఖ అధ్యక్షుడు రామ్మూర్తి నాయక్, గ్రామ పెద్దలు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# అభ్యర్థులు ఎవరైనా పార్టీ గెలుపే లక్ష్యం

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్


## నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీల పోస్టర్ ఆవిష్కరణ

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

కాంగ్రెస్‌లో అభ్యర్తులు ఎవరైనా పార్టీ గెలుపే ప్రధాన లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ స్పష్టం చేశారు.మంగళ వారం జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆరు గ్యారెంటీల పథకాలకు





సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే వాటిని అమలు చేస్తామని తెలిపారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున అధికారులు బిఆర్ఎస్ మత్తు వీడి నిస్పాక్ష పాతంగా వ్యవహరిస్తూ ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను పాటించాలని సూచించారు. నగరంలో ఫ్లెక్సీ ల తొలగింపులో కొంత మంది అధికారులు తీరు ఎన్నికల కమిషన్ నియమావళి కి విరుద్ధంగా ఉందని బీ ఆర్ ఎస్ పార్టీ నేతల ఫ్లెక్సీ లను తొలగించకుండా ముసుగు కప్పి ఉంచుతున్నారని కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీ మాత్రం తొలగిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారులకు అన్ని విధాల సహకరిస్తుందని అధికారులు ఇప్పటికైన బి ఆర్ ఎస్ మత్తు వీడి పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ...ఎన్నికల నోటిఫికేషన్ వచ్చి 24 గంటలు గడుస్తున్నప్పటికీ అధికారులు ఇంకా బీ ఆర్ ఎస్ మాయలో నే ఉన్నారని అసహనం వ్యక్తం చేశారు. నగరంలో పువ్వాడ అజయ్ బోర్డులు విపరీతంగా కనిపిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ కి సంబంధించిన బోర్డులను మాత్రమే తొలగించారని తెలిపారు. అధికారులు ఇప్పటికైనా టిఆర్ఎస్ మత్తు వదిలి ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను బేఖాతారు చేయకుండా ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. పువ్వాడ అజయ్ పేరుతో ఉన్న బోర్డులను తొలగించ కుంటే కాంగ్రెస్ కార్యకర్తలు వాటిని తొలగిస్తారని హెచ్చరించారు. వాల్ పెయింట్స్ కి సంబంధించి నగరంలో బీఆర్ఎస్వి కొన్ని వేల సంఖ్యలో ఉన్నాయని కాంగ్రెస్ వి మాత్రం ఎక్కడో ఒకటి మాత్రమే ఉన్నాయని వాటికి మున్సిపల్ కమిషన్ 4 లక్షల 14 వేల రూపాయలు ఫైన్ వేసిందని ఈ లెక్క ప్రకారం చూస్తే పువ్వా డ అజయ్ కుమార్ పేరుతో ఉన్న పోస్టర్ లకు సుమారు 4 కోట్ల రూపాయలు చెల్లంచాల్సి ఉంటది అన్నారు.ప్రభుత్వ అధికారుల తీరు ఇప్పటికైన మార్చుకావాలని హెచ్చరించారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ హామీలను బూత్, డివిజన్ అధ్యక్షులతో కలిసి ప్రతి గడపకు చేరవేయడం జరుగుతుందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరిగిందని ఈ సారి కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వంద రోజుల్లోనే కాంగ్రెస్ హామీలు అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో ప్రచారాలు ముమ్మరం చేయాలని కాంగ్రెస్ కార్యాచరణ ప్రణాళిక ప్రజల్లోకి తీసుకెల్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మలిదు, వెంకటేశ్వర్లు, లాకవత్ సైదులు, దుద్దుకురి వెంకటేశ్వర్లు, కొప్పెర సరిత ఉపేందర్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బాల సౌజన్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చోటే బాబా, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపా అధ్యక్షుడు కొంటేముక్కుల నాగేశ్వరరావు,రఘునాథ పాలెం మండల అధ్యక్షుడు భూక్యా బాలాజీ, సేవా దల్ నగర అధ్యక్షుడు సయ్యద్ గౌస్, డివిజన్ అధ్యక్షులు సయ్యద్ మహమూద్, బోజెడ్ల సత్యనారాయణ, షేక్ రజి, కొలికపొంగు రమేష్, పర్వత శ్రీను, వీరయ్య గౌడ్,భీమరెడి రమేష్, సక్రు, ఖదీర్, జాని పాషా, తది తరులు పాల్గొన్నారు




## కేటీఆర్ అన్న మాటలు ఉపసంహరించుకోవాలి

### భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి మార్తి వీరభద్ర ప్రసాద్

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ఖమ్మం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధికార ప్రతినిధి మార్తి వీరభద్ర ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు తనయుడు, ఐటి మున్సిపల్ శాఖ మంత్రి అమాయకపు చక్రవర్తిగా పేరుగాంచిన కల్వకుంట్ల తారక రామారావు పత్రికా ప్రకటనలో రెండు రోజుల్లో పులి బయటకు వస్తుందని ప్రతిపక్షాలను విమర్శించడం సరైంది కాదని, అతని అజ్ఞాతకు నిదర్శనమని భారతీయ జనతా పార్టీ భావిస్తుందని తెలిపారు. అదేవిధంగా మీ నాన్న నిజంగా పులి అయితే మొన్న తిరుపతిలో జరిగిన సంఘటన, మీకు, మీ నాన్న కు జరుగు తీరుతుందని అన్నారు. నిజంగా పులి జన స్రవంతిలోకి రాదని అది స్రవంతిలోకి వస్తే ప్రజల ప్రాణాలకు హాని. ప్రజల రక్షణ ఉండదని అటవీ అధికారులు పులలను కెమెరాల ద్వారా గుర్తించి అవి సంచరించే చోట వాటిని బోన్లలో బంధించి ప్రజలను పులుల బారి నుంచి కాపాడి వాటిని జంతుశాలలోనే ఉంచుతారని పేర్కొన్నారు . అదేవిధంగా మిమ్మల్ని కూడా ఈ ఎన్నికలలో ప్రజలు ఫామ్ హౌస్ కే పరిమితం చేస్తారని అన్నారు . ఆ కాలం ఎంతో కాలం లేదని, మీ కల్వకుంట్ల కుటుంబానికి కాలం చెల్లిందని, తెలంగాణ ప్రజలను ఎంతకాలం మోసం చేస్తారని, మీ మోసాన్ని, దగాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు . భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే మీ అవినీతిని బట్టబయలు చేస్తారని ఒళ్ళు జాగ్రత్తగా పెట్టుకొని మాట్లాడాలని. ప్రధానమంత్రి నీ విమర్శించే హక్కు మీకు గాని, మీ నాన్న కు గాని, ఇతర మంత్రులకు గాని లేదని వాపోయారు. ప్రధాని మంత్రి వస్తే స్వాగతం పలకని ముఖ్యమంత్రి తక్షణమే ఆ మాటలని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు మందా సరస్వతి, జిల్లా మహిళ అధికార ప్రతినిధి కళ్లెం విజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారీగా నగదు పట్టివేత

- పలు చోట్ల తనిఖీల్లో రూ.3లక్షలు పట్టుకున్న పోలీసులు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ముమ్మర తనిఖీలు

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో పాటు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చిందని ప్రకటించడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా పోలీసులు అప్రమత్తమైయ్యారు. ఉమ్మడి జిల్లాలోని ప్రతి మండల కేంద్రంలో, మండల శివారు, జిల్లా సరిహద్దులో చెక్ పోస్టులను ఏర్పాటు చేశారు. ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నారు. ఆర్టీసీ బస్సులను సైతం తనిఖీ చేస్తుండగా, కార్లు, లారీలు, డీసీఎంలు, చివరికి అంబులెన్స్ లను సైతం తనిఖీ చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. ఖమ్మం పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్.వారియర్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ వినిత్ ఆధ్వర్యంలో ముమ్మరంగా తనిఖీలు జరుగుతున్నాయి. అయితే ఎన్నికల కోడ్ అమలైన గంటలోపై పెద్ద ఎత్తున్న నగదను పట్టుకున్న పోలీసులు రెండవ రోజు కూడా భారీగా నగదను పట్టుకున్నారు.

### మూడు లక్షలు పట్టుకున్న పోలీసులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం వన్ టౌన్‌లో వాహన తనిఖీల్లో భాగంగా ఎటువంటి ఆధారాలు లేకుండా ఏపీ 39 ఎన్ఎల్ 7688 కారులో తరలిస్తున్న ఒక లక్ష ఇరవై వేల నగదును కొత్తగూడెం వన్ టౌన్ పోలీసులు సీజ్ చేశారు. అలాగే ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి నియోజకవర్గం పరిధిలోని కల్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు తనిఖీలు చేపట్టగా ఓ వ్యక్తి వద్ద నుంచి రూ. 80 వేల నగదను పట్టుకున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో కి రావడంతో



తనిఖీల్లో భాగంగా నగదను పట్టుకున్న పోలీసులు వాటిని సీజ్ చేశారు. ఆంద్ర నుండి ఖమ్మం వైపు వెళ్తున్న కారును చెక్ పోస్ట్ వద్ద తనిఖీ చేసిన పోలీసులు రూ.80 వేల రూపాయాలు స్వాధినం చేసుకున్నారు. అలాగే మధిర నియోజవకర్గం పరిధిలోని ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని గాంధీ సెంటర్ లో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేస్తుండగా, కంచికచర్లకు చెందిన జనార్ధన్ రావుకు వద్ద ఉన్న రూ.1,00,000 నగదును ఎర్రుపాలెం ఎస్సై ఎం సురేష్ స్వాధీనం చేసుకున్నారు. ఎలాంటి ఆదారాలు లేకపోవడంతో ఆ నగదును స్వాధీనం చేసుకున్నారు.

# కథ కంచికి... బీఆర్ఎస్ ఇంటికి...!

## కేసీఆర్ పాలనతో ప్రజలు విసుగుపోయారు
## ఇందిరమ్మ రాజ్యం రావాలని కోరుకుంటున్నారు
## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి
## నేలకొండపల్లిలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమం





**(నేలకొండపల్లి-విజయంన్యూస్):**
తెలంగాణలో బీఆర్ఎస్ కథ ముగిసిందని... ఆ పార్టీ నేతలందరూ ఇంటికి పరిమితమయ్యే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం రామచంద్రపురం, సుర్దేపల్లి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన గడపగడపకు కాంగ్రెస్ ప్రచార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ రెండు గ్రామాల్లోని ప్రతి గడపకూ తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించారు. హస్తం పార్టీకి ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ పాలనతో తెలంగాణ ప్రజలంతా విసుగుపోయారని పేర్కొన్నారు. ఇంకో 50 రోజులు మాత్రమే బీఆర్ఎస్ కు మిగిలి ఉన్నాయన్నారు. ఆ తరువాత ప్రజలు కోరుకుంటున్న ఇందిరమ్మ రాజ్యమే అధికారంలోకి వస్తుందని తెలిపారు. ఈ పర్యటనలో ప్రసాద్ రెడ్డి వెంట మోహన్ రెడ్డి, పల్లెబోయిన లక్ష్మీనారాయణ, లక్కం ఏడుకొండలు, నెల్లూరి భద్రయ్య, శ్రీను, కొడాలి గోవిందరావు, చెర్వు స్వర్ణ, మామిడి వెంకన్న, మన్నె నగేష్, అనంతు సత్యం, కట్టెకోల సుధాకర్, వాకా శ్రీనాథ్, జాన్ రెడ్డి, చిలకల సీతారావమ్మ, గరిడేపల్లి రామారావు, కడియాల శ్రీసు, చింతనిప్పు సైదులు, సీత్యా తదితరులు ఉన్నారు.

**ఖమ్మం రూరల్ మండలంలో**
**పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన**

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఖమ్మం రూరల్ మండలంలో మంగళవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మంగళగూడెం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ కాంగ్రెస్ నాయకులు కన్నెటి వెంకన్నను పరామర్శించి ఓదార్చారు. అదే గ్రామంలో మృతిచెందిన బుర్రా వీరబాబు మృతదేహాన్ని, కస్నాతండాలో మృతిచెందిన గుంటి కృష్ణమూర్తి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి ఆత్మలకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించారు. అరెకోడు గ్రామంలో పలు కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆర్థిక సాయాలను కూడా అందజేశారు. ఈ పర్యటనలో ప్రసాద్ రెడ్డి వెంట మండల పార్టీ అధ్యక్షులు కల్లెం వెంకట్ రెడ్డి, సుదగాని ఉపేందర్, గొనే భుజంగ రెడ్డి, పాపానాయక్, ఉపేందర్, బొజెడ్ల వెంకటయ్య, ఏనుగు వెంకట్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, కొప్పుల చంద్రశేఖర్, తిప్పి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, గునిగంటి రమేష్, యువనేత గోపి, ప్రభాస్ తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా పనిచేద్దాం

## త్వరలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహిద్దాం
## పార్టీ నాయకులతో పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు

(కూసుమంచి-విజయంన్యూస్)



పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులందరం పనిచేయాలని పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానంపై నమ్మకం ఉందని, తనకు పాలేరు టిక్కెట్ కేటాయించే అవకాశం ఉందని స్పష్టం చేశారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి మనమంతా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని నిన్న రాత్రి ఖమ్మం వచ్చిన సందర్భంగా టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావుని తన నివాసంలో పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, ఢిల్లీ పర్యటన వివరాలను అడిగి తెలుసుకున్నారు, అనంతరం రాయల త్వరలో పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేస్తానని వివరించారు... ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంకెన వాసు,యడవల్లి రాంరెడ్డి, నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు,సర్పంచ్ కేతినేని వేణు,జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ,బత్తుల రమేష్, యడవల్లి నాగరాజు,తదితరులు పాల్గొన్నారు..

# మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్

**ఖమ్మం, అక్టోబర్ 10(విజయంన్యూస్):**
నూతన కలెక్టరేట్ లోని జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ %౮% మానిటరింగ్ కమిటీ సెల్ ను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రంలో టెలివిజన్లు, ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల సంబంధ వార్తలు, ఫిర్యాదులను ఎప్పటికప్పుడు కలెక్టరేట్ లోని కంట్రోల్ రూమ్ కు చేరవేయాలన్నారు. ఎన్నికల సంబంధిత ప్రకటనలు, ప్రచారాలపై గట్టి నిఘా పెట్టాలన్నారు. ప్రకటన, ప్రచారానికి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో ఖర్చు విషయమై రేట్ కార్డు ను పొంది, ఆ ప్రకారం ఎప్పటికప్పుడు సంబంధిత పార్టీ, అభ్యర్థుల ఖర్చులో పొందుపర్చే విధంగా వ్యయ పరిశీలకునికి సమర్పించాలన్నారు. ఎన్నికల విధులు అత్యంత కీలకమయినవని, సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, అదనపు పౌరసంబంధాల అధికారి వి. శ్రీనివాసరావు, ఎంసిఎంసి కమిటీ సభ్యులు .వి.ఆర్.ఆర్.పి. ఫణికుమార్, సీనియర్ పాత్రికేయులు ఎన్. వెంకట్రావు, డిపిఆర్వో కార్యాలయ టైపిస్టు ఎస్. శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో అలరించిన పల్సర్ మానియా 2.౦ స్టంట్ షో..

## ప్రారంభించిన వీవీసీ సంస్థ అధినేత వంకాయలపాటి

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**



వెంకటరమణ బజాజ్ గ్రూప్స్ ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని పెవిలియన్ గ్రౌండ్లో పల్సర్ బైక్ తో గోస్ట్ రైడర్లు అబ్బురపరిచే విన్యాసాలు ఆహుతులను అలరించాయి.. గోస్ట్ రైడర్లు పల్సర్ బైక్ తో చేసే విన్యాసాలు చూడడానికి ఖమ్మం ప్రజలు భారీగా పెవిలియన్ గ్రౌండ్ కు తరలివచ్చారు..తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా వెంకటరమ బజాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు.. డ్రైవింగ్ లైసెన్స్ ఉండి రిజిస్ట్రేషన్ చేసుకున్న యువకులుకు గోస్ట్ రైడర్స్ స్టన్స్ చేసే విధంగా శిక్షణ ఇచ్చి పల్సర్ బైక్ తో స్టన్స్ చేయించారు..స్టన్స్ చేయడానికి యువకులు ఆసక్తి చూపించారు..ఖమ్మంలో పల్సర్ స్టంట్ షో ను ప్రారంభించిన వివిసి, వీఆర్ఏ సంస్థల అధినేత వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ అనంతరం నూతన పల్సర్ ఎన్.150 బైక్ ను వివిసి, వీఆర్ఏ సంస్థల అధినేత వంకాయ లపాటి రాజేంద్రప్రసాద్ గారు, మరియు బజాజ్ తెలంగాణ ఆర్ఎం సాయి హరి ఇరువురు కలిసి లాంచ్ చేయడం జరిగింది. .స్టంట్ షో ప్రత్యేకత గురించి ఆహుతలకు వివరించారు.. భారతదేశంలో అన్ని రాష్ట్రాల్లో, ముఖ్య పట్టణాలలో పల్సర్ మానియా 2.0 స్టంట్ షోస్ జరుగుతున్నాయి.. కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కంప్లీట్ చేసుకుని తెలంగాణ రాష్ట్రంలో పల్సర్ స్టంట్ షో నిర్వహించే అవకాశం ఖమ్మం పట్టణానికి ఇచ్చినందుకు బజాజ్ తెలంగాణ ఏరియా మేనేజర్ కి కృతజ్ఞతలు తెలిపారు..భారతదేశంలో యూత్ కి బాగా నచ్చిన వెహికల్ పల్సర్ బైక్..అందరికీ నచ్చే విధంగా ఈరోజు గోస్ట్ రైడర్స్ స్టన్స్ విన్యాసాలు చూడడానికి వచ్చిన యువకులకు, పల్సర్ అభిమానులకు కన్నుల పండగ ఉంటుంది.. ఖమ్మంలో జరిగిన ఈ కార్యక్రమంలో వెంకటరమణ బజాజ్ డైరెక్టర్ వంకాయలపాటి వీరేన్ చౌదరి, తెలంగాణ రాష్ట్ర బజాజ్ సేల్స్ఆర్ఎం సాయి హరి, తెలంగాణ రాష్ట్ర సర్వీస్ ఆర్ఎం స్టాలిన్, తెలంగాణ రాష్ట్ర బజాజ్ ఏఎస్ఎం ఆర్జు, పాల్గొన్నారు.



# మాకు అందరు సమానమే

ఈసీ నిబంధనల మేరకు ఉద్యోగులందరం పనిచేస్తాం

అసెంబ్లీ ఎన్నికలకు అందరి సహకరించండి

ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వాహణకు సహకరించండి

ఎన్నికల నిబంధనలను అన్ని పార్టీలు తప్పక పాటించాలి

పార్టీల ప్రతినిధులకు సూచించిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్



**ఖమ్మం, అక్టోబర్ 10(విజయం న్యూస్):**

ఎన్నికల నియమావళిని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం జెడ్పి సమావేశం మందిరంలో పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా, ఎన్నికల నియమావళి పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన వెంటనే రాజకీయ పార్టీలు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని, ఉల్లంఘనకు పాల్పడరాదని తెలిపారు. 18-19 సంవత్సరాల వయస్సు గల 44 వేల మంది ఓటర్లు క్రొత్తగా నమోదయినట్లు ఆయన అన్నారు. క్రొత్తగా ఓటరు జాబితాలో తొలగింపులు ఉండవని ఆయన తెలిపారు. ప్రముఖుల ఓట్ల విషయంలో అన్ని జాగ్రత్తలు చేపట్టినట్లు ఆయన అన్నారు. ఇంకా క్రొత్తగా ఓటరు నమోదుకు అర్హత గల వారిని వెంటనే నమోదు చేసుకునేలా చూడాలన్నారు. నామినేషన్ల తర్వాత ఇవిఎం లను నియోజకవర్గాలకు తరలిస్తామన్నారు. కౌంటింగ్ కేంద్రం రఘునాథపాలెం మండలం జింకల తాండ లోని గోడౌన్లలో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన అన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించడం జరిగిందని, రాజకీయ పార్టీలు తమ ప్రచార వివరాలను తెలియజేయాలని తెలిపారు. ప్రభుత్వ ఆస్తులపై ఎలాంటి ప్రచార సంబంధిత అంశాలు ఉండరాదని తెలిపారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికలకు సంబంధించి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టిన సంబంధిత ఎన్నికల అధికారుల అనుమతులు తప్పనిసరిగా పొందాలని తెలిపారు. 1950 నెంబర్ తో కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసినట్లు, సి విజిల్ యాప్ పై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన అన్నారు. 40 వేల ఎపిక్ కార్డులు రాగా, ఆయా ఓటర్లకు అందజేసినట్లు, మరో 60 వేల ఎపిక్ కార్డులు త్వరలో రానున్నట్లు ఆయన తెలిపారు. ఇంకా ఎపిక్ కార్డు రాని వారు, ఓటరు లిస్టులో తమ పేరు ఉందా లేదా చూసుకోవాలని ఆయన అన్నారు. బూత్ లెవల్ ఏజెంట్ ల జాబితా రాజకీయ పక్షాలు వెంటనే సమర్పించాలన్నారు. పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ, అంతరాష్ట్ర, అంతర్ జిల్లా చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 15 ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు, ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్, వీడియోగ్రాఫర్, పోలీస్ సిబ్బందితో ఏర్పాటు చేశామన్నారు. రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. అపోహలు, పుకార్లు నమ్మవద్దని, నిజాలు తెలుసుకొని వ్యవహరించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, అదనపు డిసిపి ప్రసాద రావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి నల్లమోతు తిరుమల రావు, బిజెపి పార్టీ ప్రతినిధి జిఎస్ఆర్ఏ. విద్యాసాగర్, సీపీఐ(ఎం) పార్టీ ప్రతినిధి పొన్నం వెంకటేశ్వర రావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బాలగంగాధర తిలక్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి లింగబోయిన సతీష్, టిడిపి పార్టీ ప్రతినిధి కె. కరుణాకర్, బీఎస్పీ పార్టీ ప్రతినిధి సిహెచ్. నాగేశ్వరరావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సీనియర్ అసిస్టెంట్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది

అందరు ఈసీ నిబంధనలు పాటించాల్సిందే

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

విలేకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

జిల్లా వ్యాప్తంగా ముమ్మర తనిఖీలు ఏర్పాటు చేశామన్న సీపీ



**ఖమ్మం, అక్టోబర్ 10(విజయంన్యూస్):**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సోమవారం ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వి.పి. గౌతమ్ తెలిపారు. మంగళవారం జెడ్పి సమావేశ మందిరంలో ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో ఎన్నికల షెడ్యూల్, నిబంధనలను పోలీస్ కమిషనర్ తో కలిసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన వివరించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల అవుతుందని అన్నారు. నవంబర్ 3వ తేదీ నుంచి నామినేషన్లను స్వీకరించనున్నామని, నామినేషన్ల స్వీకరణకు నవంబర్ 10 చివరి తేదీ అని, 13న స్క్రూటిని నిర్వహించనున్నామని తెలిపారు. నవంబర్ 15 న నామినేషన్ల ఉపసంహారణకు చివరి తేదీ, నవంబర్ 30న ఎన్నికలు నిర్వహించి, డిసెంబర్ 3న ఎన్నికల కౌంటింగ్ నిర్వహించనున్నట్లు వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని నిక్కచ్చిగా అమలు చేసేందుకు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామన్నారు. కంట్రోల్ రూమ్, సి-విజిల్ లకు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయంలో ఉన్న పొలిటికల్ ఫంక్షనరీ ల ఫోటో లను 24 గంటల్లోగా, ప్రభుత్వ స్థలాలలో ఉన్న రాజకీయ పార్టీల పోస్టర్లు, బ్యానర్లను, గోడలపై రాతలను 48 గంటల లోగా తొలగించాలని, అలాగే ప్రయివేట్ స్థలాల్లో 72 గంటల్లోగా తొలగించాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు. ఎన్నికల ప్రవర్త నియమావళిని ప్రభావంతంగా అమలు చేసేందుకు ఫ్లయింగ్ స్క్వార్డులు, ఎస్ఎస్టి, విఎస్టి, ఎంసిఎంసి, ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలను ఇప్పటికే క్రియాశీలకం చేశామన్నారు. నామినేషన్ల స్వీకరణ కు 10 రోజుల ముందు వరకు అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన వ్యక్తులు ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎన్నికలను స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రజలు, మీడియా ప్రతినిధులు, సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికలు ప్రతిష్టాత్మకమైనవని అన్నారు. జిల్లాలో ఎన్నికలను స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిబంధన లు ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేసారు. సామాజిక మాధ్యమాల్లో ఎవరు కూడా తప్పుడు ఫేక్ మెసేజ్ లను ఫార్వర్డ్ చేయవద్దని జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, అదనపు డిసిపి ప్రసాద రావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రాంబాబు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎవర్నీ ఉపేక్షించేది లేదు

- ఎన్నికలు న్యాయబద్దంగా జరిగేలా చూడాలి
- వ్యయ పర్యవేక్షణ నిఘా పెరగాలి
- తనిఖీలు ముమ్మరం చేయాలి
- వ్యయ పర్యవేక్షణ కమిటీ సమిక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

**ఖమ్మం, అక్టోబర్ 10(విజయం న్యూస్):**




ఎన్నికలు స్వేచ్ఛ, న్యాయబద్ధంగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. మంగళవారం జెడ్పి సమావేశ మందిరంలో వ్యయ పర్యవేక్షణ అమలు కమిటీ సమావేశాన్ని పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ తో కలిసి కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల్లో డబ్బు, మద్యం లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా విజిలెన్స్ కమిటీ క్రియాశీలకంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఆదాయపన్ను, జిఎస్టి విభాగాలు ఎన్నికల్లో తమ కార్యాచరణ నివేదిక సమర్పించాలన్నారు. బ్యాంకర్లు అనుమానాస్పద లావాదేవీలను సంబంధిత రిటర్నింగ్ అధికారులకు సమాచారమివ్వాలన్నారు. వైన్ షాపులు బేవరేజ్ నుండి ఎంత మద్యం తీసుకుంటున్నది, అమ్మకాలకు సంబంధించి గత 3 నెలల నివేదిక సమర్పించాలన్నారు. బెల్ట్ షాపుల విషయంలో అట్టి బెల్ట్ షాపుకు మద్యం సరఫరా చేసిన వైన్ షాపుపై చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ, బల్క్ విత్ డ్రాయల్, ఒకే అకౌంట్ నుండి చాలా అకౌంట్లకు మనీ ట్రాన్స్ఫర్ విషయంలో బ్యాంకర్లు సంబంధిత రిటర్నింగ్ అధికారికి సమాచారం ఇవ్వాలన్నారు. 10 లక్షలకు ఎక్కువ మొత్తం విత్ డ్రాయల్ జాబితా జిల్లా ఎన్నికల అధికారికి సమర్పించాలన్నారు. ఎక్కువ సంఖ్యలో ఆన్లైన్ ట్రాన్స్ ఫర్, డిజిటల్ లావాదేవీలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, అదనపు డిసిపి ప్రసాద్ రావు, వ్యయ పర్యవేక్షణ జిల్లా నోడల్ అధికారి సాయి కుమార్, జిల్లా రవాణాధికారి కిషన్ రావు, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, జిల్లా సహకార అధికారిణి విజయకుమారి, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, ఏసీపీ గణేష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.